# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.
Janam Reporter
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948

సంపుటి : 01 సంచిక : 154 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 24 - సెప్టెంబర్- 2024
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## దేశంలో విద్వేషం, హింసను వ్యాప్తి చేస్తున్న బీజేపీ-ఆర్ఎస్ఎస్



ఆర్ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్నాయని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్కడికి వెళ్లినా కులాలు, మతాలు, రాష్ట్రాలు, భాషల మధ్య విభజనలు తెచ్చి ఘర్షణలను మిగతా..2లో

## తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవీ...



టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచారణకు ఆదేశించింది.
లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి.

2

## లెబనాన్లో వైమానిక దాడులు..100 మంది మృతి



లెబనాన్లో హిజ్బుల్లాకు చెందిన వందలాది స్థావరాలపై విరుచుకుపడింది.

100 మంది మరణించారు. 400 మందికి పైగా గాయపడ్డారు.

హైదరాబాద్ : లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా మిలిటెంట్లే లక్ష్యంగా ఇటీవలే పేజర్స్, వాకీ టాకీలను పేల్చివేసిన ఇజ్రాయెల్.. మిగతా..2లో

## సంపదను తిరిగిచ్చేస్తున్న అమెరికా..



- భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది.
- "ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది.
- 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు.
- "క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు.

న్యూఢిల్లీ: 4 వేల పురాతన వస్తువులను అమెరికా .. భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. మిగతా..2లో

# పాపం పోవాలి అంటే అఖండ దీపం వెలగాలి..

## బచ్చు అవినాష్ దేవి చంద్ర.



ప్రపంచ నలుమూలల ఉన్నటువంటి కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గత కొన్ని రోజులుగా తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై జరుగుతున్న వివాదానికి ప్రాయశ్చితంగా 11 రోజుల పాటు దీక్షను చేపట్టేందుకు సంకల్పించుచున్నానని శ్రీ తారా వారాహి లోక కళ్యాణార్ధ సేవా భారత ట్రస్ట్ ఫౌండర్ బచ్చు ఫౌండేషన్ చైర్మన్ బచ్చు అవినాష్ దేవి చంద్ర అన్నారు. ప్రభుత్వ వైఫల్యమో, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుల తప్పిదమో.. తెలిసో తెలియకనో పాపం జరిగింది. ఈ పాపానికి ప్రాయశ్చితం జరగాలంటే దీపం వెలగాలి. అందుకే 11 రోజుల దీక్షతో పాటు అఖండ దీపారాధన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అఖండ దీపం నా స్వగృహం బచ్చు ఫౌండేషన్ పెద్దాపురం నుండి మొదలవుతుందనీ ఈ కార్యక్రమం మన పవిత్ర సాంప్రదాయాలను కాపాడుకోవడానికి, ఈ పాపం వలన ప్రస్తుత భవిష్యత్ తరాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రాయశ్చిత్తం చేసేందుకు ఉద్దేశించబడిందనీ వివరించారు. అఖండ దీపారాధన కార్యక్రమం బచ్చు ఫౌండేషన్ పెద్దాపురం నుండి పాదయాత్రతో ప్రారంభమవుతుంది. పెద్దాపురం నుండి తిరుమల వరకు పాదయాత్రగా జరుగుతున్న అఖండ దీపం కార్యక్రమంలో ప్రాయశ్చితంగా ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా అఖండ దీపం బ్రతకాలని ఇందులో నెయ్యి పోసి సహకరించాలని కోరారు. ఈ గొప్ప కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని మీ ఇంట్లో కూడా ప్రతి రోజూ ఉదయం సాయంత్రం అఖండ దీపాన్ని వెలిగించి జరిగిన తప్పుకి క్షమాపణ కోరడం మన బాధ్యతగా పరిగణించాలని, అఖండ దీపాన్ని వెలిగించాలని కోరారు. ప్రపంచాన్ని వణికించిన కరోనా సమయంలో కూడా ఇలా అఖండ దీపాన్ని వెలిగించి మనం నిదర్శనం చూపించి కరోనాను తరిమికొట్టాము. మన రాష్ట్రం నుండి ఈ పాపం పోవాలని, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని చేపడుతున్నఈ గొప్ప కార్యక్రమంలో అఖండ దీపాన్ని వెలిగించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి వస్తారని, భాగస్వాములు అవుతారని ఆశిస్తు న్నానన్నారు. అసాధారణ ఘటనల కారణంగా పవిత్రతను పునరుద్ధరించడం మన ఆధ్యాత్మిక ఆచారాలను కాపాడే అవసరం ఎంతో అవుతుంది. అందులో భాగంగానే 11 రోజుల దీక్ష మరియు అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. మానవ తప్పిద కారణంగా జరిగిన పాపం పోవాలంటే దీపం వెలగాలి. ఈ గొప్ప సంకల్పంలో అందరూ భాగం కావాలని పత్రికా ముఖంగా కోరారు.

## టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు



- భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ
- వైసీపీ నేతలు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు.
- వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం
- ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారని చెప్పారు.

అమరావతి: తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు. ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు. జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని మిగతా..2లో



## సంపదను తిరిగిచ్చేస్తున్న అమెరికా..

మొదటి పేజీ తరువాయి

భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ 19వేల సీఈ (??) – వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులుబీ ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు.కాగా "క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో–పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. "ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి.

## దేశంలో విద్వేషం, హింసను వ్యాప్తి చేస్తున్న బీజేపీ-ఆర్ఎస్ఎస్

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: దేశంలో విద్వేషం, హింసను భారతీయ జనతా పార్టీ ఆ పార్టీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్నాయని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. వాళ్లు ఎక్కడికి వెళ్లినా కులాలు, మతాలు, రాష్ట్రాలు, భాషల మధ్య విభజనలు తెచ్చి ఘర్షణలను ప్రోత్సహిస్తారంటూ విమర్శలు గుప్పించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పూంచ్ జిల్లాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, పహారి, గుజ్జర్ కమ్యూనిటీల మధ్య చీలకలు తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని, ఆ పార్టీ యత్నాలు విఫలమవుతాయని అన్నారు.ప్రేమతోనే విద్వేషాన్ని అధిగమించగలం. ఒకవైపు విద్వేష వ్యాప్తి చేస్తున్నవారు, మరోవైపు ప్రేమను ప్రమోట్ చేస్తున్నవారు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అందర్నీ కలుపుకొని వెళ్లి ప్రతి ఒక్కరి హక్కుల కోసం ముందుంటుంది. మాకు అందరూ సమానమే. ఎవరినీ వెనకబడనీయం" అని రాహుల్ చెప్పారు. జమ్మూకశ్మీర్ ప్రజలతో సహా ఎవరు ఏ పని చేయమని తనను అడిగినా అ పని చేయడానికి సిద్ధమని, ఏ సమస్యనైనా పార్లమెంటు ముందు ప్రస్తావించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత విపక్షాల బలం పెరిగిందని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక చట్టాలు, విధానాలకు వ్యతిరేకంగా విపక్షాలు ఐక్యంగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు.

## లెబనాన్లో వైమానిక దాడులు..100 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

తాజాగా భీకర వైమానిక దాడులకు పాల్పడింది. లెబనాన్లో హిజ్బుల్లాకు చెందిన వందలాది స్థావరాలపై విరుచుకుపడింది. సోమవారం ఉదయం జరిగిన ఈ దాడుల్లో కనీసం 100 మంది మరణించారని, 400 మందికి పైగా గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఏడాది కాలంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయని, అయితే ఇంత పెద్ద సంఖ్యలో మరణాలు నమోదు కావడం ఇదే తొలిసారి అని పేర్కొంది. "ఇవాళ (సోమవారం) ఉదయం నుంచి లెబనాన్ దక్షిణ పట్టణాలు, గ్రామాలపై శత్రు దాడులు జరిగాయి. 100 మంది మరణించారు. 400 మందికి పైగా గాయపడ్డారు. మరణించినవారిలో పిల్లలు, మహిళలు, పారామెడిక్స్ ఉన్నారు" అని పేర్కొంది. కాగా లెబనాన్లో దాడులపై ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గాలంట్ స్పందించారు."లెబనాన్లో మా దాడులను తీవ్రతరం చేస్తున్నాం. మా దేశ ఉత్తర భూభాగంలోని ప్రజలు వారి ఇళ్లలో ప్రశాంతంగా నివసించాలనే మా లక్ష్యం నెరవేరే వరకు మా చర్యలు కొనసాగుతాయి" అని స్పష్టం చేశారు. లెబనాన్లో వైమానిక దాడుల అనంతరం సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న లెబనాన్లో దక్షిణం, తూర్పు బెకా లోయతో పాటు సిరియాకు సమీపంలో ఉండే ఉత్తర ప్రాంతంలో కూడా దాడులు చేశామని పేర్కొన్నారు. కాగా గతేడాది ఇజ్రాయెల్లో నరమేధం సృష్టించిన హమాస్కు హిజ్బుల్లా మద్దతిస్తోంది. పలుమార్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి రాకెట్లను ప్రయోగించింది. అందుకే హిజ్జుల్లా స్థావరాలను దెబ్బతీయడంపై ఇజ్రాయెల్ దృష్టిసారించింది.

## తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవీ...

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుబ్రహ్మణ్యస్వామి వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ చేయాలని సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని స్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణులతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు... తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచారణకు ఆదేశించింది. దీంతో ఛైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ చేసేందుకు టీటీడీకి సొంత విజిలెన్స్ విభాగం ఉందన్నారు. విజిలెన్స్ విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు.

## ధాన్యం బోనస్‌పై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

హైదరాబాద్‌బీ తెలంగాణలో ఖరీఫ్ నుంచి సన్నాల వడ్లకు రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని.. ఈ నిర్ణయం విప్లవాత్మకమైనదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఖరీఫ్ పంట కొనుగోలుపై జాయింట్ కలెక్టర్‌లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖా మేనేజర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ(సోమవారం) ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఖరీఫ్‌లో 60 లక్షల 39 వేల ఎకరాల్లో ధాన్యాన్ని రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. 146 లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామని తెలిపారు. 91 లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అంచనా వేసిందని అన్నారు. మొట్టమొదటిసారిగా 40 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వకు గోడౌన్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రల నుంచి వచ్చే ధాన్యంపై గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆశించిన మేరకు సన్నాల దిగుబడి చేస్తున్నారని అన్నారు. 36 లక్షల 80 వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేస్తున్నారని వివరించారు. 88 లక్షల 9 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేశామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

### హరీష్, కేటీఆర్‌లపై ప్రభుత్వ విప్ ఫైర్

ధాన్యం కొనుగోలులో అధికారులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అన్నీ ఏర్పాటు చేస్తామని వివరించారు. రైతులు సున్నిత మనస్కులు అని తెలిపారు. వారి మనస్తత్వన్నీ బట్టి అధికారులు నడుచుకోవాలని సూచించారు. ఖరీఫ్‌లో సేకరించిన సన్నాలతో జనవరి నుంచి చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడించారు. మూడు కోట్ల మంది లబ్ధిదారులకు గానూ ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## మోకాళ్ల నొప్పులకు ఎర్రజిల్లేడు ఆకులు దివ్యౌషధం

ఎర్రజిల్లేడు గురించి అందరికి తెలుసు.. జిల్లేడు ఆకు నుంచి పాలు వస్తాయి, ఆ పాలు కళ్లల్లో పడితే కళు మండుతాయి అని మనం చిన్నప్పుడు వినే వాళ్లం. జిల్లేడు ఆకుకు ఆయుర్వేదంలో గొప్ప స్థానం ఉంది. ఎందుకంటే ఎంతో మందిని బాధించే మోకళ్ల నొప్పులకు ఈ ఎర్రజిల్లేడు మొక్క ఆకులు అద్భుతంగా పనిచేస్తాయట. పెళుసైన ఎముకలు మరియు కీళ్లనొప్పులు, రక్తపోటు లేదా చక్కెర సంబంధిత సమస్యల వల్ల కలిగే కీళ్ల నొప్పులను ఇది సులభంగా పరిష్కరిస్తుంది. అంతే కాదు మోకాళ్ల నొప్పుల నుంచి తక్షణం ఉపశమనం కలిగించే శక్తి దీనికి ఉంది. ఎర్ర జిల్లేడు మొక్క యొక్క ఆకులు, పువ్వులు అనేక వ్యాధులకు దివ్యౌషధం. పెళుసైన ఎముకలు, కీళ్లనొప్పులు, రక్తపోటు లేదా చక్కెర సంబంధిత సమస్యల వల్ల కలిగే కీళ్ల నొప్పులను ఇది సులభంగా పరిష్కరిస్తుంది. అంతే కాదు మోకాళ్ల నొప్పుల నుంచి తక్షణం ఉపశమనం కలిగించే శక్తి దీనికి ఉంది. పాత తరానికి ఈ మొక్క గురించి తెలిసినప్పటికీ, యువ తరానికి దాని గురించి పెద్దగా తెలియదు. ఈ మొక్క ఔషధం పశువులలో ముడతలు పడిన చర్మం, విషపు కుట్టడం, పాదం మరియు నోటి జ్వరాలను నయం చేయడానికి పనిచేస్తుంది. సహజసిద్ధంగా పెరిగే రోడ్డుపక్కనే సంజీవిని అంటే తప్పేమీ కాదు. వయసు పెరిగే కొద్దీ కాలి కండరాలు బలాన్ని కోల్పోతాయి. దీని కారణంగా, కూర్చోవడం లేదా నిలబడటం కష్టం అవుతుంది.

జిల్లేడు ఆకులతో మోకాళ్ల నొప్పులు ఎలా తగ్గుతాయి?

ఆకులను నీటిలో వేసి మరిగించి, ఆకులను తీసి, దానిపై పటికను పూసి, నూనె సహాయంతో నొప్పి ఉన్న ప్రదేశంలో అతికించండి. తర్వాత పాత గుడ్డ తీసుకుని మరిగించిన నీళ్లలో ముంచి ఆకు అంటుకున్న చోట మద్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కాళ్లు, కీళ్ల నొప్పులు మాయమవుతాయి.

# ప్రధానికి జగన్ లేఖపై సర్వత్రా విస్మయం

**సీబీఐ లేదా న్యాయ విచారణ కోరలేదేం?**

**పైగా మెజారిటీ టీటీడీ సభ్యులు**

**బీజేపీవారేనని చెప్పడంలో మతలబేంటి?**

**చంద్రబాబుపై దుష్ప్రచారమే లక్ష్యం**

**ఈ వైఖరితో పార్టీకే చేటు.. నేతల్లో ఆందోళన**



అమరావతి వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో అపవిత్ర నెయ్యి వినియోగించిన పరిణామం.. కోట్లాది శ్రీవారి భక్తుల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు చూశాక తన రాజకీయ భవిష్యత్‌పై మాజీ సీఎం వైఎస్ జగన్ గందరగోళంలో పడ్డారా.. దీనినెలా ఎదుర్కోవాలో అర్థంగాక అయోమయానికి గురయ్యారా...? అనే సందేహాలు రాజకీయ వర్గాల్లోనే కాదు.. సామాన్య ప్రజల్లోనూ వ్యక్తమవుతున్నాయి. గత శుక్రవారం (20న) ఎంపిక చేసుకుని పిలిపించుకున్న మీడియా ప్రతినిధుల ముందు ఈ వ్యవహారంపై విచారణకు డిమాండ్ చేసిన ఆయన.. ప్రధాని మోదీకి రాసిన లేఖలో ఆ ఊసే ఎత్తకపోవడం గమనార్హం. పైగా టీటీడీ బోర్డులో అత్యధిక సభ్యులు బీజేపీ వారేనని.. వారిని మోదీ ప్రభుత్వంలోని కేంద్ర మంత్రులే సిఫారసు చేశారని ప్రస్తావించడం.. బెదిరిస్తున్నట్లు అనిపిస్తోందని, ఈ ఘోరం వెనుక మీ వాళ్లు కూడా ఉన్నారని బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లుగా ఉందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. హైకోర్టు సిటింగ్ జడ్జితో గానీ.. కోర్టు నియమిత కమిటీ ద్వారా గానీ విచారణ జరపాలని జగన్ బాబాయి, టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఇప్పటికే హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేశారు. జగన్ లేఖలో ఎంతసేపూ సీఎం చంద్రబాబును దూషించడం.. ఆయనపై చర్య తీసుకోవాలని కోరడమే తప్ప.. దీనిపై సీబీఐ వంటి కేంద్ర ఏజెన్సీలతో దర్యాప్తు జరిపించాలని గానీ, న్యాయ విచారణ చేయించాలని గానీ కోరకపోవడం విస్మయం కలిగిస్తోంది. తాను సీఎంగా ఉన్నప్పుడు పవిత్రమైన తిరుమలలో జరిగిన అపరాధంపై ఆత్మవిమర్శ చేసుకోకపోగా.. ఎదురుదాడికి దిగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వాడిన నెయ్యిలో జంతు కొవ్వు ఉందంటూ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ)కు చెందిన కాఫ్ లేబొరేటరీ నుంచి వచ్చిన నివేదికను టీటీడీ ఈవో, టీడీపీ నేతలు కొద్దిరోజుల కింద విడుదల చేశారు. అంతకుముందు సీఎం చంద్రబాబు ఈ అంశాన్ని కూటమి పార్టీల సమావేశంలో ప్రస్తావించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి భక్తికోటి నివ్వెరపోయింది. ఇంత అపరాధం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పెద్దఎత్తున నిరసనలకు దిగింది. బిత్తరపోయిన జగన్ గత శుక్రవారం తాడేపల్లి ప్యాలెసలో తన అనుకూల మీడియా ముందు మాట్లాడారు. చంద్రబాబు ఈ విషయం బయటపెట్టడం వల్లే తిరుమల ప్రతిష్ఠ దెబ్బతిందని.. ఇందుకు ఆయన్ను తిట్టాలని, అక్షింతలు వేయాలని ప్రధాని మోదీకి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తానని చెప్పారు. తర్వాత బెంగళూరు వెళ్లిపోయారు. ఈలోపు ప్రసాదానికి సంబంధించి మరిన్ని వాస్తవాలు వెలుగు చూడడం, జాతీయ స్థాయిలో తీవ్ర దుమారం రేగడంతో ప్రధానికి లేఖ రాశారు.

### బీజేపీ వాళ్ల పాత్రా ఉందనా..?

మోదీకి రాసిన లేఖలో జగన్ ఎలాంటి విచారణలూ కోరలేదు. తిలా పాపం... తలా పిడికెడు అన్నట్లు ఇందులో బీజేపీకీ భాగముందని హెచ్చరించినట్లుగా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కేంద్ర మంత్రులు సిఫారసుచేసిన బీజేపీ వాళ్లే టీటీడీ బోర్డులో అత్యధికంగా ఉన్నారని, నెయ్యి, ఇతర పదార్థాల కొనుగోలు ప్రక్రియను బోర్డు సభ్యులే పర్యవేక్షిస్తారని.. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉండదని జగన్ తన లేఖలో ప్రస్తావించారు. దీనర్థం.. ఈ కల్తీ నెయ్యిలో బీజేపీ పాత్ర కూడా ఉందని బ్లాక్‌మెయిలింగ్ చేయడమేనని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక ఈ ఏడాది జూలై 12న శాంపిల్స్ తీశారని.. 23నే ఎన్‌డీబీబీ నివేదిక వస్తే చంద్రబాబు ఇన్నాళ్లూ ఎందుకు బహిర్గతం చేయలేదని జగన్ లేఖలో ప్రశ్నించారు. అయితే ఆ నెయ్యి శాంపిల్స్ తీయించింది చంద్రబాబు ప్రభుత్వమే కదా! మరి తన హయాంలో లేబొరేటరీలో నెయ్యిని పరీక్షించారో లేదో జగన్ ఎందుకు చెప్పలేదు? పైగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని.. జనం కోపంతో ఉన్నారని.. దాని నుంచి దృష్టి మళ్లించడానికే ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారని చెప్పారు. అయితే ఆ కూటమిలో బీజేపీ భాగస్వామిగా ఉందని.. ప్రభుత్వంలోనూ భాగస్వామి అని తెలిసినా విమర్శలు చేశారు. దీనిని బీజేపీపై ఎదురుదాడిగా ప్రధాని పరిగణిస్తే జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదని రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఇంకోవైపు.. వివాదం నుంచి ఎలా బయటపడాలో తెలియక ఆత్మరక్షణలో పడిపోయినట్లయిందని వైసీపీ ముఖ్య నేతలు కూడా అంటున్నారు. ఆయన తీరుతో తాము, పార్టీ శ్రేణులు కూడా ఇరుకునపడ్డామని.. ఇది మున్ముందు పార్టీనే ముంచేసేలా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌కు ఆ సంపదను తిరిగిచ్చేస్తున్న అమెరికా..




న్యూఢిల్లీ: 4 వేల పురాతన వస్తువులను అమెరికా . భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2వేలు బీసీఈ – 19వేల సీఈ (??) – వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులుబీ ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు.. త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా "క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో–పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. "ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో–పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో–పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్లు)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు.

### వచ్చే ఏడాది భారత్‌లో..

క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

### మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం

విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్–మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమీకండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్–అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.

# టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు

మొదటి పేజీ తరువాయి

తిరుమల లడ్డూ వివాదం..

సుప్రీంను ఆశ్రయించిన వైవీ...



భక్తులు ఇచ్చిన ఆస్తులను విక్రయించాలని గత టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చిందని గుర్తుచేశారు. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే ప్రయత్నించిందని మండిపడ్డారు. టీటీడీని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనేది బయటకు తీస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు భక్తులకు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

### తిరుమల లడ్డూ కల్తీపై 'సిట్'కు ఏపీ సర్కార్ ఆదేశం

టీటీడీ ఆస్తుల విషయంలో గతంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సీఎం చంద్రబాబుని పవన్ కళ్యాణ్ కోరారు. గత పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని చూసిందని అన్నారు. ఆ ఆస్తుల విలువ రూ.23.92 కోట్లుగా లెక్కగట్టారని చెప్పారు. టీటీడీ ఆస్తుల విక్రయం ద్వారా రూ.100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నించిందని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీలు, పలు హిందూ ధార్మిక సంస్థలు బాధ్యతగా, బలంగా స్పందించాయని పవన్ కళ్యాణ్ చెప్పారు.

### శ్రీవారి ఆలయంలో ప్రారంభమైన మహా శాంతి యాగం..

తిరుమల శ్రీవారికి రాజులు, భక్తులు కొన్ని శతాబ్దాలుగా నగలు, ఆభరణాలు అందజేశారని తెలిపారు. ఆ ఆభరణాల జాబితాను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పవన్ కళ్యాణ్ కోరారు. స్థిరాస్తులను అమ్మేయాలని చూసినవారు శ్రీవారి ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా ఉన్నారా లేదే అనేదానిపై దృష్టిపెట్టాలని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి స్పెషల్ దర్శనం కోసం రూ.10,500 తీసుకున్నారని.. భక్తులకు మాత్రం బిల్లు రూ.500కే ఇచ్చారని చెప్పారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ కోరారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మిస్తామని అప్పటి పాలకులు చెప్పారని అన్నారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? అనే అంశాలపై సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని కోరారు. ఎంత మేరకు శ్రీవాణి ట్రస్ట్ ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాలని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష చేయాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# రుద్రంకోట గ్రామంలో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం



వెలేరుపాడు సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామంలో కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,మరియు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వంద రోజులలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు అందించిన సుపరిపాలన గురించి కూటమి నాయకులు, అధికారులు ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేయటం జరిగింది. నిరుద్యోగ యువతకు మెగా డియస్సితో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ,పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5 రూపాయలతోనే 175 అన్న క్యాంటీన్లు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పించన్లు పెంపు,ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లింపులు ,లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు,వరదల సమయంలో విజయవాడ నగరం అతలాకుతలం ఐన్నప్పుడు ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అదేవిధంగా దసరా,దీపావళి పండుగలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సు,వంటి పథకాలు మొదలు అవుతాయి అన్నారు.అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత నిధులలో ఒక లక్ష రూపాయలు కూడా రుద్రంకోట గ్రామానికి ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ప్రజా శ్రేయస్సు ముఖ్యం అని ప్రజల దీవెనలతో మరింత ముందుకు సాగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఐటీడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొవ్వాల క్రాంతికుమార్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ, సావిలి శివ,బోల్లిన బాబ్జీ,బచ్చులకూర వెంకట కృష్ణారావు, గారపాటి మురళి, మద్దినశెట్టి వెంకన్నబాబు, కొవ్వల నరేష్, సచివాలయం ఉద్యోగస్తులు జి దుర్గారావు, తెల్లం నవీన్, సున్నం మీన, ఓంకార్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దేశాప్రజలకు క్షమాపణ చెప్పాలి


## డా జాడి రామరాజు నేత





హన్మకొండ సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 23 సోమవారం రోజున బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిదిగాలిహన్మకొండ దళిత మోర్చా జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం కు హాజరైనహన్మకొండ ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్వతంత్రరాకముందు నుండి దళితబహుజన వర్గాలపై సమయం దొరికినప్పుడల్లా నాటి జహర్ లాల్ నెహ్రూ నుండి నేటి నాఖిల్ రాహుల్ ఘండి అలియాస్ రాహుల్ గాంధీ వరకు దళితులపై విషం సిమ్ముతూనే ఉన్నారని అన్నారు అదే విదంగా భారత రాజ్యాంగ ను తుచ తప్పకుండ అమలు చేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు నాడు జహర్ లాల్ నెహ్రూ మహిళ లను చట్టసభలోకి రాకుండా అడ్డుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ నాటి ప్రధాన మంత్రి జహర్ లాల్ నెహ్రూ కదా అని అన్నారు అదే విదంగా మహిళ లకు 33%రిజర్వేషన్ బిల్లు కోసం మొదటి న్యాయశాఖమంత్రి రాజ్యాంగనిర్మాత డా బాబా సాహెబ్ అంబెద్కర్ ను నిండు పార్లమెంట్ లో అవమాన పరచి రాజీనామా చెయ్యడానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులు జహర్ లాల్ నెహ్రు అవుతే అంబేద్కర్ కోరుకున్న 33% మహిళా బిల్లును ఏమోధించి చట్టం తీసుకొంచింది బీజేపీ ప్రభుత్వం అని అన్నారు అదే విదంగా రాహుల్ గాంధీ దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుని గా విదేశాలకు వెళ్లి దేశం లో ఉన్న చట్టాలను అగౌరాపారుస్తున్నారని అన్నారు అదేవిదంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ,ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం శుద్ధి చేసి పులామాల వేసినారు తర్వాత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన అమెరికా లో భారతదేశ బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు తమ గవర్నమెంటు వచ్చాక రిజర్వేషన్లు రద్దు చేస్తామని దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మాట్లాడిన కారణంగా భారతదేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముదుసు స్టాలిన్, జిల్లా సెక్రెటరీ నల్ల రవీందర్, ఎస్సి మోర్చ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి బండి వినయ్ సాగర్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# రేపల్లె డివిజనల్ కార్యాలయం గ్రీవెన్స్ కు 7 ఫిర్యాదులు నమోదు



రేపల్లె సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంసోమవారం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన 7 ఫిర్యాదు అందాయని ఆర్డిఓ హేలా షారో న్ తెలియజేశారు వచ్చిన ఫిర్యాదులు వివరాలను తెలియజేస్తూ నగరం మండలం సిరిపూడి గ్రామం నుండి అప్పికట్ల చంద్రావతి మరియు ఐదుగురు రైతులు కలిసి వారి పంట భూమి ప్రక్కన చెరువులు త్రవ్వడం వలన పంట సాగు చేసుకుందుకు వీలుపడటం లేదని కావున సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ . నగరం మండలం పెదమట్లపూడి గ్రామం నుండి తాడేపల్లి మంగమ్మ మరియు ఐదుగురు రైతులు కలిసి వారి పంట భూములు ప్రక్కన చెరువులు త్రవ్వడం వలన పంట సాగు చేసుకోలేకపోవుచున్నామని కావున సదరు సదరు సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ . రేపల్లె మున్సిపాలిటీ నుండి 28 వార్డు నందు డ్రైనేజీ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ రేపల్లె మున్సిపాలిటీ నుండి రేపల్లె మున్సిపల్ పార్కు వద్ద తోపుడుబండ్ల నియంత్రణ మరియు పార్కు నందు మురిగి కాలువ పూడిక తీయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ నగరం మండలం పెద్దపల్లి గ్రామం నందు డ్వాక్రా గ్రూప్ నందు జరిగిన అవకతవకలను పై విచారణ జరిపి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ కొల్లూరు మండలం తోకలవానిపాలెం గ్రామ కాపురస్తురాలైన పుల్లపాటి చిట్టెమ్మ అనువారు గ్రామకంఠం నందు తనకు కల భూమి ఆక్రమణకు గురికాబడిందని సదర సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ రేపల్లె మండలం మోల్లగుంట గ్రామ కాపురస్తులైన కొల్లాటి సాయినాథ్ అనువారు గంగడ పాలెం నందు కనక గల భూమిని ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం 7 అర్జీలు వచ్చినవి ఆమె తెలియజేశారు వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండల పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పాక్స్) నూతన భవనము మరియు గోదాం మరియు సీఎస్సీ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు 39వేల మేర రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుంది. రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి మరియు సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మన వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు సుమారు రుణమాఫీ 436కోట్ల రూపాయల మేర రుణమాఫీ ఇప్పటి వరకు జరిగింది. అలాగే రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి 500 రూ. బోనస్ మరియు అదేవిధంగా విధంగా దసరా నాడు రైతులకు రైతు భరోసా ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన ముఖ్యమంత్రిగా రైతులు అప్పులో పుట్టి అప్పులతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి సుమారు రాష్ట్రవ్యాప్తంగా 39 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవడం జరిగింది. కానీ ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ ప్రభుత్వంపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం వద్దేచూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్ కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతన్నారు మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ, మాజీ మంత్రి ట్విట్టర్ టిల్లు సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ వారి సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి మన సీఎం ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, పాక్స్ డైరెక్టర్, రైతులు, అధికారులు మరియు డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళ్లి వెంకట్ రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఫాక్స్ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నలుబోలు రవీందర్, మరియు రిజిస్టార్ జగన్ మోహన్ రావు, డిసివో, ఏవో, మార్కెడ్ డిఈ, అగ్రికల్చర్ ఏడి, అధికారులు రైతులు మహిళా నాయకురాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు ఇవ్వాలని రోడ్డెక్కిన వృద్ధులు

## రాస్తారోకో చేస్తున్న వృద్ధులకుమద్దతు తెలిపిన సిపిఐ



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :ప్రతినెల 5వ తేదీ లోగా ఆసరా పింఛన్లు ఇవ్వాలని ఆత్మకూరు మండల కేంద్రం గాంధీ చౌక్ లో ఆసరా పింఛన్దారులు రాస్తారోకో చేశారు. ప్రతినెల ఆలస్యంగా పింఛన్లు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి ఐదో తేదీలోగా పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ శెట్టి, మోష, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ అక్కడికి చేరుకొని వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జూలై నెల పింఛన్లు ఆగస్టు నెల చివరి తేదీన ఇవ్వటం సరికాదన్నారు. ఆగస్టు నెల పింఛను ఈనెల 23వ తేదీ వచ్చిన అధికారులు ఇవ్వకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రతినెల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి స్త్రీలకు ఆసరా పింఛన్లే జీవనాధారం అని ఆలస్యంగా ఇవ్వటంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి నెల 5వ తేదీల్లోగా పింఛన్ ఇవ్వకుంటే మండలంలోని ఆసరా పింఛన్దారులను సమీకరించి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఆసరా పింఛన్ రూ. నాలుగు వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన ఇంకా జాప్యం సరికాదన్నారు. పట్టణ ఏఐ వై ఎఫ్ అధ్యక్షుడు రవి, వినేష్, రాములు, మణెమ్మ ఆసరా పింఛన్దారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ప్రబలుతున్న విష జ్వరాలు

## -దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞాపనలు

## -నియోజకవర్గంలో డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నాయి అని ప్రజల ఆందోళన

రేపల్లె సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :నియోజకవర్గాల్లో పారిశుద్ధ్యం పడకేయడంతో దోమలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు కానీ మండల స్థాయి అధికారులు కానీ పంచాయతీ అధికారులు కానీ ఎవరు పారిశుధ్యం పై తగిన చర్యలు తీసుకోకపోవడంతో దోమలు పెరిగి విశ్వద్వారాలు ప్రవర్తనయని ప్రజలు వాపుతున్నారు. దీనికి తోడు పందుల సంచారం అధికంగా ఉంది దాని నివారించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. బజార్ల వెంట కుక్కలు ఆవులు సంచరిస్తూ వాహనదారులకు వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్న వాటిపైన చర్యలు లేవు. దోమల వలన చిన్నారులకు కూడా ప్లేట్లు పడిపోతున్నాయి ఇదే అదునుగా డాక్టర్ల వద్దకు రోగులు పెడితే జ్వరం అని చెబితే వెంటనే అనేక టెస్టులు చేసి డెంగ్యూ వ్యాధిని భయపెట్టి వారి దగ్గర వేలాది రూపాయలను దోచుకుంటున్నారు ప్లేట్లు ఎక్కించాలని రేపల్లె పరిసర ప్రాంతాల్లో వైద్యశాలల్లో వైద్యం చేయకుండా కార్పొరేట్ వైద్యశాలకు పంపుతున్నారు అక్కడ కార్పొరేట్ వైద్యులు విపరీతంగా చార్జీలు వేస్తూ టెస్టులు చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారు అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఎవరైనా అధికారులను ప్రశ్నిస్తే తూర్పు మంత్రంగా బ్లీచింగ్ కలపని సున్నానే తల్లి చేతులు దులుపుకుంటున్నారు మరికొందరైతే దోమల నివారణకు వాదిని చేస్తే ఒక్క దోమ కూడా చచ్చే పరిస్థితి లేదని ప్రజలే బాహాటంగా విమర్శిస్తున్నారు అధికారులు స్పందించి దోమల నివారణకు డ్రైనేజీలలో లార్వా పెదగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని దోమల నివారణకు ప్రతినిత్యం బ్లీచింగ్ సున్నం చెల్లించాలని కోరుకుంటున్నారు

# మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంతో వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన భేటీ

## పార్లమెంటరీ పార్టీ ప్రత్యేక పరిశీలకుడిగా నియామకం పట్ల కృష్ణదాస్ అభినందనలు



ఆమదాలవలస,సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : శ్రీకాకుళం పార్లమెంటరీ పరిశీలకులుగా వైయస్సార్సీపి పార్టీ తరుపున మాజీ స్పీకర్ , సీనియర్ నాయకులు తమ్మినేని సీతారాం ను, ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఉత్తరాంధ్ర జిల్లాలోని అత్యంత సీనియర్ నాయకుడిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తమ్మినేని సీతారాం ను, మాజీ డిప్యూటీ సీఎం మరియు వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులుగా మళ్ళీ పగ్గాలు చేపట్టిన ధర్మాన కృష్ణ దాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోమవారం ఆముదాలవలసలో తమ్మినేని నివాసంలో మాజీ స్పీకర్ సీతారాం ను,కృష్ణదాస్ స్వయంగా కలిసి,అభినందనలు తెలియజేశారు. రానున్న నాలుగున్నర ఏళ్లలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమిష్టిగా ఐక్యతతో పని చేద్దామని కృష్ణదాస్ కోరారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ప్రజల్లో ఎండగడుతూ పార్టీ ప్రజాపక్షంగా ఉండేలా పోరాటాలు కొనసాగిద్దామని తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ తరపున తమ్మినేని సేవలు చరిత్ర సృష్టించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు నరసన్నపేట ఎంపీపీ అరంగి మురళి, నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి పొందర కుల అధ్యక్షులు ఆర్ అప్పన్న తదితరులు పాల్గొన్నారు

# సంక్షోభంలోనూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న గొప్ప పరిపాలనా దక్షుడు చంద్రబాబు

## -రాష్ట్రాన్ని వంద రోజుల్లో గాడిలో పెట్టాం

## -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామసెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ఉస్తేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు ఆమె వివరించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ‘వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. రూ.12లక్షల కోట్ల అప్పులే మిగిల్చారన్నారు. ప్రస్తుతం వాటికి ఏటాకు రూ.20వేల కోట్ల వరకూ వడ్డీ చెల్లించాల్సి ఉంది. ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమైంది.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే విపత్తులు తోడయ్యాయని, అవాంతరాలను అధిగమిస్తూ.. అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొంతమేర ఊరట లభిస్తోంది. ధాన్యం కొనుగోలు బిల్లు రూ.1600కోట్లు పెండింగ్ ఉండగా.. ఇటీవల వాటిని విడుదల చేశామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు రూ.2500కోట్లు నిధులు మంజూరు చేశాం. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి.. సాగునీరు అందించామని తెలిపారు. ‘వైసీపీ పాలనలో డ్వాక్రా సంఘాల పేరిట రూ.కోట్లు కొల్లగొట్టారు. ఇంటింటికీ తాగునీటి సరఫరాకు చర్యలు చేపడతాం. దీపావళికి ఉచిత గ్యాస్ సిలెండర్లు అందజేస్తాం. గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే సౌమ్య భరోసా ఇచ్చారు. అనంతరం సీఎం సహాయనిది నుంచి మంజూరు కాబడిన వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన గోకర్ల శ్రీనివాసరావు రెండు లక్షల 50 వేల రూపాయలు మరియు కొడవటికల్లు గ్రామానికి చెందిన కొట్టూరు హేమంత్ లకు లక్ష రూపాయల చెక్కులను ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామసెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం స్థానిక కాకానీ నగర్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పెద్దాపురం వీరులపాడు మండలంకు చెందిన రంగిశెట్టి నీలిమ కు రూ.5లక్షలు, నందిగామ పట్టణానికి కాకానీ నగర్ కు లేళ్ళ సావిత్రి రూ. 92,902/-ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలబారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక ఐక్య ఉద్యమం చేపట్టాలి....

## -ఐక్య ఉద్యమాల ద్వారా లేబర్ కోడ్ లను తిప్పి కొట్టగలుగుతాం....

## -ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి....



రామగుండం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎన్ టి పి సి లేబర్ గేట్ ఎదురుగా కార్మిక సంఘాల పిలుపుమేరకు నిరసన కార్యక్రమం జరిగింది. నిరసన కార్యక్రమంలో లేబర్ కోడ్ లను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా ఎలాంటి చర్చ లేకుండా పార్లమెంటులో కార్మిక చట్టాలను సవరించింది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించి ఆమోదించింది. ఆదానీ అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు కార్మిక చట్టాలను తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించింది. ఈనాడు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మోడీ చర్యలను నిరసిస్తూ బ్లాక్ డే ను విజయవంతంగా కొనసాగిస్తున్నది. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పిగా కార్మిక చట్టాలను సవరించే చర్యలను, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మోడీ ప్రభుత్వం విధానాలను తిప్పి కొట్టాలంటే దేశంలో బలమైన విశాల ఐక్య ఉద్యమం జరగాలి,ఆ దిశగా కార్మిక వర్గం ఉద్యమాలలో కలిసి రావాలని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చైతన్యంతో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల రమేష్, కలవల రాయమల్లు, కోడిపుంజుల లక్ష్మి, గూడూరి వైకుంఠం, బత్తుల సదానందం, బత్తుల రాజన్న, ఎస్.డోమన్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత ప్రభుత్వ ఆశయం

**-సంక్షేమం... అభివృద్ధి ప్రధాన అజెండాగా పాలన...**

**-ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన**

**-మాట ఇచ్చాం... నెరవేర్చుకుంటాం.**





రేపల్లె **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్)** :సంక్షేమం...అభివృద్ధి... ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను సమర్థంగా అమలు చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతోందని అన్నారు. సంక్షోభంలోనూ అభివృద్ధి... సంక్షేమం ప్రజలకు అందిస్తూ వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం, ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి సభ్యులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్లు రూ.3000 నుండి రూ. 4000 రూపాయలకు, విభిన్న ప్రతిభావంతులకు రూ 3000 నుండి రూ .6000 రూపాయలు పెంచుతామని చేసిన వాగ్దానం నెరవేర్చుకున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జులై 1వ తేదీన రాష్ట్రంలో అవ్వ తాతలకు పెంచిన రూ .4000 లతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన ఏరియర్లు రూ. 3000 కలిపి ఒక్కో లబ్ధిదారునకి రూ.7 వేల రూపాయలు వారి ఇంటి వద్ద అందజేయనున్నారు. 28 వర్గాలకు చెందిన 65, 18, 496 మంది పింఛన్ లబ్దిదారులకు ప్రతి నెల ఇస్తున్నట్టు తెలిపారు. ప్రజలందరి మద్దతుతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చటమే ప్రథమ కర్తవ్యంగా భావించి మాట ఇచ్చిన ప్రకారం పింఛన్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మంచి చేసే నిర్ణయాలతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎన్ని కల హామీల అమలుపై తొలి సంతకాల'తో సిఎం చంద్రబాబు పాలన ప్రారంభించారని అన్నారు. ఐదు కీలక హామీలను ఇప్పటికే అమలు చేశారని చెప్పారు. నిరుద్యోగుల కొరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ, జగన్ సర్కారు రైతుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించేలా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. జగన్ మూసేసిన అన్న క్యాంటీన్ల ను పునరుద్ధరించామని గుర్తు చేశారు. అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం, అల్పాహారాన్ని రూ.5 కే అందిస్తున్నట్లు చెప్పారు. పేదలు, కూలీల తోపాటు వివిధ పనులపై పట్టణాలకు వచ్చే ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని 175 అన్న క్యాంటీన్ ల ద్వారా పేదల కడుపు నింపుతున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. సూపర్ సెక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే అమలు చేసిన హామీలతో పాటు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. అక్టోబర్ నెల నుంచి రాష్ట్రంలో కొత్తగా పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. మరో ప్రక్క రాజధాని నిర్మాణంతో పాటు, పోలవరం నిర్మాణం రహదారులను అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు సలిగల రాజశేఖర్ బాబు, ఆర్డీవో హేలా షారోన్, ఎమ్మార్వో శ్రీనివాసరావు, కమిషనర్ సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నాయకులు, తాత ఏడుకొండలు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, ధర్మ తేజ, సాయి తదితరలు పాల్గొన్నారు.

## హిందీ భాష వ్యాప్తికి కృషి చేసిన ఉపాధ్యాయులకు సన్మానం



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్)** :హిందీ భాషా వ్యాప్తికి కృషి చేసిన ఉపాధ్యాయులకు దుప్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం లక్ష్మినారాయణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుల సముదాయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఈ భాషా పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. అనంతరం హిందీ భాష వ్యాప్తికి ఉపాధ్యాయులు హనుమంతరావు బండారు సునీతలను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపక మంచ్ వ్యవస్థాపక అధ్యక్షులు అక్తర్ పాషా, అలీమ్, నాగేశ్వర్ ,మజాహేర్, పద్మ ,ముక్తాబాయి, రోజా, శ్రీలత, కల్పన, శశికళ మంజుల పాల్గొన్నారు.

## పేదల అసైన్మెంట్ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లు

### బడుగు వెంకటేశ్వర్లు



కనిగిరి**సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్)** :రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం వెచ్చించిన భూములను కనిగిరి రిజిస్టర్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగాయని రిజిస్ట్రేషన్ వాటిని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు కనిగిరి సబ్ రిజిస్టర్ కు బాధితులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భూముల కొనుగోలు స్కీం కింద పీసీ పల్లి మండలం మెట్లవారిపల్లి, కోదండరాంపురం గ్రామస్తులకు 22 మంది దళితులకు గుంటూరు లింగన్నపాలెం రైతులకు చెందినటువంటి భూములను భూమి కొనుగోలు పథకం ద్వారా ప్రభుత్వం కొని పేదలకు అసైన్డా మార్చి 44 ఎకరాలు పంపిణీ చేసినారని గుర్తు చేశారు.ఈ భూముల్లో షెడ్యూల్ సహకార సంఘం లిమిటెడ్ వారు ఆరు బావులు వ్యవసాయానికి తొవ్వించారని భూముల అభివృద్ధి కొరకు పేదల దగ్గర ఉన్నటువంటి పట్టాలను కనిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు తనకా పెట్టుకుని ప్రతి వ్యక్తికి 8400 లోను మంజూరు చేసినారని తెలిపారు.ఈ లోను 2023 నవంబర్ న గత రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలు రద్దు చేసే క్రమంలో ఇవి రద్దయిపోయినాయని వివరించారు.అయితే ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి భూములను దళితులకు పంచినటువంటి అసైన్మెంట్ భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు.2023 వరకు ప్రభుత్వం దగ్గర తాకట్టులో ఉన్న భూములను అదే ఆఫీసులో 2010లో ఎలా రిజిస్టర్ చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి పేదల భూములను పేదలకు దక్కేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల చిన్నబాలయ్య,ఎర్రగుంట్ల పెద్ద బాలయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నా?

## తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీపై భగ్గుమన్న హిందూ ధార్మిక సంఘాలు

### అమరచింత గాంధీ విగ్రహం ముందు నిరసన ప్రదర్శన



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :** తిరుపతి లడ్డును కల్తి చేసి హిందువుల మనోభావాలకను దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం హిందూ ధార్మిక సంఘాలు హిందూ ఐక్యవేదిక నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాల నాయకులు మేర్వరాజు, క్యామ భాస్కర్లు మాట్లాడుతూ తిరుపతి మహా క్షేత్రంలో అన్య మతస్తులను ఉద్యోగులుగా నియమించి దేవస్థాన పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. లడ్డులో కల్తీ నెయ్యి, పందికొవ్వులు కలిపి లడ్డును కల్తీ చేశారని ఆరోపించారు. తిరుమల తిరుపతి మహా ప్రసాదం లడ్డులో కల్తీ నెయ్యి నూనెలతో వ్యర్థ పదార్థలతో తయారు చేసి హిందూ మనోభావాలు దెబ్బ తీసిన తిరుపతి దేవస్థానం గత ప్రభుత్వం పాలక మండలి వాటిని తయారు చేసే విధంగా ప్రోత్సహించిన వారందర్నీ కఠినంగా శిక్షించాలని తిరుమల దేవస్థానం లో అన్యామతస్తులను ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ హైక్యవేదిక ధార్మిక సంఘాల నాయకులు నరాల నారాయణ, మరాటి అశోక్ కుమార్, నరసింహులు గౌడ్, అనిల్ కుమార్, మాకంనరసింహులు గురుస్వామి, మ్యాడం కృష్ణయ్య, విజయ్ యాదవ్, రాకేష్ శెట్టి, నరాల సిద్దు రాములు, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని నిరశిస్తూ, చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్....




రామగుండం **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక చట్టాలను రద్దు చేసి ప్రవేశపెట్టిన 4 కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ, 2024 సెప్టెంబర్ 23 న దేశ వ్యాప్తంగా "బ్లాక్ డే " గా పాటించాలని కేంద్ర కార్మిక సంఘాలు. ఐఎన్టియుసి ఎఐటియుసి,ఎచ్ ఎం ఎస్, సిఐటియు,ఎఐయుటి యుసి, టియుసిసి,ఎస్ ఈ డబ్ల్యూ ఎ,ఎఐసిసిటి యు,ఎల్ పి ఎఫ్, యుటియుసి , రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు లో బాగంగా సోమవారం హైదరాబాద్ లోని అర్ ఎల్ సి ఆఫీస్ లో తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ, ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న పి ఎఫ్, ఇ ఎస్ ఐ, గ్రాట్యుటీ, వారాంతపు సెలవు, అదనపు పనికి అదనపు వేతనం, కనీసవేతనం, సమానపనికి సమానవేతనం, వేతన ఒప్పందాలు మొదలైన వాటి స్తానంలో వర్కిగ్ కండిషన్ కోడ్,పారిశ్రామిక సంబందాల కోడ్, సామాజిక బద్రత కోడ్, వేతన కోడ్ ఈ 4 కోడ్స్ ను తెచ్చారని కొత్త లేబర్ కోడ్స్ అమలైతే కార్మకులు ప్రస్తుతం ఉన్నహాక్కులను కోల్పోతామని,వాటి రద్దు కోసం అన్ని సంఘాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఐఎన్టియుసి ఎఐటియుసి,ఎచ్ ఎం ఎస్, సిఐటియు,ఎఐయుటి యుసి, టియుసిసి,ఎస్ ఈ డబ్ల్యూ ఎ,ఎఐసిసిటి యు,ఎల్ పి ఎఫ్, యుటియుసి , నుండి ఐఎన్టి యుసి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా , నాగన్న గౌడ్ , విజయ్ కుమార్ యాదవ్ , మల్లేష్ అన్ని సెంట్రల్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమం.....



రామగుండం **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్)** :స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు , సిబ్బంది కలసి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్ , ఎ ఎస్ ఐ మల్లేశం తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది , నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తో పాటు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి....

**-4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి...**

**-జేఏసీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన....**



రామగుండం **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని,4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటించాలని పిలుపులో భాగంగా,సోమవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, ఐఎఫ్టియు ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి గతంలో సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామికవేత్తలకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు.కార్మిక వర్గానికి అన్యాయం చేసే 4 లేబర్ కోడ్ ను రద్దు చేయాలని, గడువు ముగిసిన కనీస వేతన జీవో లను సవరణ చేసి, కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26000/-రూ అమలు చేయాలని, కార్మికులకు కనీస పెన్షన్ 9000/- రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే స్థానిక ఎన్టిపిసి యాజమాన్యం గతంలో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం సీనియర్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ సంఘాల నాయకులు సిఐటియు నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్టియు చిలుక శంకర్, గోదావరి యూనియన్ అట్టేపెల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ ఈ భూమయ్య, వెంకటస్వామి, నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, కే మహేందర్, దాసు, ఎండి షమీం, ఏ చంద్రమౌళి, ధరణి రాజయ్య, మల్లయ్య, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆత్మకూర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆర్థిక సహాయం



ఆత్మకూరు వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎంతోమంది ఆర్థికంగా నష్టపోయారు. వారిని ఆదుకునేందుకు వనపర్తి జిల్లా ఆత్మకూర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ తమ గ్రామాలలో 36,590వేల రూపాయలను సేకరించారు. విద్యార్థులు సేకరించిన నగదును కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి ఇంటర్మీడియట్ విద్యా అధికారి ఏ. అంజయ్యకు సోమవారం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆదర్శ అభినందించారు.

## లక్నో మున్సిపల్ కమిషనర్ తో భేటీ అయిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

### అభివృద్ధి పనులపై పరస్పర చర్చలు..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :** అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా, ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోకు వెళ్లిన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు మరియు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,తో కలిసి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి, లక్నో మున్సిపల్ కమిషనర్ తో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో, హైదరాబాద్ నగరానికి సంబంధించి అమలు చేయగల అభివృద్ధి పనులపై చర్చ జరిగింది.లక్నో నగరంలో ఉన్న సాఫల్యమైన మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యక్రమాలు, మరియు అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎలా అమలు చేయవచ్చోనని అభిప్రాయాలు సేకరించారు. ముఖ్యంగా, పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం నిర్వహణ, శునక నియంత్రణ, మరియు రహదారుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది.ఈ అవగాహనతో, హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం, మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యాచరణ రూపకల్పన చేయబడుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు..

## "బెస్ట్ సర్వీస్ ఫర్ సొసైటీ జాతీయ అవార్డుకు" ఎంపికైన మద్దెల దినేష్.....



రామగుండం **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :** ప్రజా ఉద్యమాలు, సామాజిక సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అక్టోబర్ 06న.తిరుపతిలో దినేష్ కు అవార్డ్ ప్రధానం చేయునున్న జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త, ఉద్యమకారుడు నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడుతూ, ప్రజల హక్కుల సాధన కొరస పోరాటం చేస్తూ, నిరుపేదలు, నిరాశ్ర యులకు, అనాధలకు, అభాగ్యులకు అన్నర్తులకు అండగా ఉంటున్న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కి బెస్ట్ సర్వీస్ ఫర్ సొసైటీ జాతీయ అవార్డ్ 2024 కు ఎంపికయ్యారనీ వారు పేర్కొన్నారు.మద్దెల దినేష్ వామపక్ష భావాలు కల్గిన వ్యక్తి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ, ప్రజాసంఘాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తు ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఉద్యమకారుడని, ఒక వైపు ప్రజా ఉద్యమాలు చేస్తూ మరో వైపు సామాజిక సేవలు చేస్తూ, ముందుకు సాగుతున్న మద్దెల దినేష్ సేవలను ఉద్యమాలను వాటి ఫలితాలను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా గుర్తించిన జాతీయ అధ్యక్షులు నాల్ల రాధాకృష్ణ, బాదె వెంకటేశం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు గుర్తించి, అవార్డుకు సహకరించిన వారికి మద్దెల దినేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో అక్టోబర్ 6, 2024 ఆదివారం రోజున అవార్డ్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ అయిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ ఫర్ సొసైటీ జాతీయ అవార్డ్ ఎంపికైన సందర్భంగా ప్రధానం చేస్తారని మద్దెల దినేష్ తెలిపారు.

## భారతదేశ గర్వించదగ్గ నటుడు చిరంజీవి: కందుల



పొన్నూరు **సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్)** :భారతదేశ గర్వించదగ్గ మహానటుడు కొణిదెల శివ శంకర వరప్రసాద్ (చిరంజీవి) అనీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు,తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. సోమవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మీడియాతో మాట్లాడారు. భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో డాన్సుల విభాగంలో ప్రపంచ రికార్డు సాధించిన పద్మవిభూషణ్, భారతదేశ మాజీ కేంద్ర మంత్రి చిరంజీవి తన 150 సినిమాల్లో డాన్సులతో పసి పిల్లల దగ్గర నుండి పండు ముసలి వాళ్ళ వరకు అలరించిన ఓకే ఒక నటులు చిరంజీవి దక్షిణ భారతదేశంలో చిరంజీవి సాధించిన రికార్డులు, పొందిన అవార్డులు మరే ఏ నటుడు సాధించలేదని కందుల వేణు వర్ధన్ వ్యాఖ్యానించారు. 3 నంది,9 ఫిలింఫేర్ అవార్డులతో,పాటు పద్మభూషణ్ %ఢ% పద్మవిభూషణ్ వంటి భారతదేశం అత్యున్నత పురస్కారాలు చిరంజీవి ని వెతుక్కుంటూ వచ్చాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చిరంజీవి గారికి స్థానం లభించడం ఎంతో సంతోషించదగ్గ విషయం తెలుగు జాతికి దొరికిన ఆణిముత్యం చిరంజీవి అని ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీర్వాదాలు సదా ఉండాలని కందుల వేణు వర్ధన్ అభిలాషించారు.

# స్వర్ణాంధ్ర ఏ 2047 మిషన్‌లో భాగస్వాములుకండి.

## -క్యూఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు, సలహాలను పంచుకోండి.

## -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన పిలుపు.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికత పత్రం.. ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టిసారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని.. నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని.. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డా. జి.సృజన.. సీపీవో వై.శ్రీలతతో కలిసి స్వర్ణాంధ్ర ఏ 2047 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విలువ కలిగిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం-డిజిటల్ సూపరిపాలన, వాతావరణ ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం, సాంకేతికతతో కూడిన అందుబాటులో వైద్యం, నైపుణ్యం పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, వ్యాపార, వాణిజ్య అసోసియేషన్ల కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఇలా వివిధ వర్గాలకు అవగాహన కల్పించి, అభిప్రాయాలు పంచుకునేలా పోస్టర్లతో అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.




# బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన

## -రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్...



రామగుండం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : రామగుండం పట్టణంలోని మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ జన్మదినం పురస్కరించుకొని, బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో... స్థానిక తబిత నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు అన్నదానం చేయడం జరిగింది. బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, రామగుండం బిఆర్ఎస్ పార్టీ పక్షాన కోరుకంటి చందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మరొకసారి రామగుండం నియోజకవర్గం లో విజయ డంక మోగించి, రామగుండం ప్రజలందరికీ సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ భగవంతుని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఇసంపల్లి తిరుపతి,ఎండి అత్తరుద్దీన్,బాధావత్ సారయ్య నాయక్, అసాది వేణుగోపాల్,నిమ్మ రాజుల సాగర్, కత్తెరమల నర్సింగ్,ఎండి ఇంతియాజ్,ఎండి హామీద్ పాషా,నయీమ్ పాషా,కలవెని మల్లేష్, కుమారస్వామి, దురిశెట్టి శ్రీనివాస్,కాంపెల్లి నవీన్,భోగే మల్లేష్,సారయ్య నాయక్,గుండా రాజు, రాంబాబు నాయక్, పార్నంది జస్వంత్, కలవల మహేందర్, కోట ఎల్లన్న, దురిశెట్టి సంజయ్, బొడ్డుపల్లి ఆశ్వంత్, రాజేష్,మహిళ నాయకురాలు కోడిపుంజుల కోమల, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ పాల్గొన్నారు.

# రక్తదానం... ప్రాణదానంతో సమానం



రేపల్లె సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :రక్త దానం చేయడం ప్రాణ దానం తో సమాన మని శ్రీ ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్. రవి చంద్ర కుమార్ అన్నారు. ఎన్ సి సి, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్త దాన శిబిరం నిర్వచించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం పట్ల సుముఖుతతో ముందడుగు వేయాలని కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్, రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ రక్త నిధి కేంద్రంలో రక్తం యొక్క నిల్వలు పూర్తిగా క్షీణించిన నేపథ్యంలో ఎన్ సి సి క్యాడట్లు మరియు కళాశాల విద్యార్థులు రక్తం దానం చేయుటలో ముందుండాలి అని కోరారు. కార్యక్రమంలో 30 మంది రక్త దాతలు పాల్గొని రక్తాన్ని ఇచ్చారు.

# అర్జీల పరిష్కారంలో స్పష్టత ఉండాలి..

## -పారదర్శకత, నిబంధనల మేరకు ఆర్జీలను పరిష్కరించండి..

## -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ ) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీ కుమారి లతో కలిసి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. నిబంధనలను పాటిస్తూ సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఆర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శకంగా పరిష్కారం ఉండాలని, గడువుతీరిన ఆర్జీలు ఏ స్థాయిలోను పెండింగ్ ఉండరాదన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ఆర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా ఆర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 111 అర్జీలు అందగా.. వీటిలో రెవెన్యూ- 38, పోలీస్-20,యంఎయుడి 16, డీఆర్‌డీఏ- 5, పంచాయతీరాజ్- 11, కోపరేటివ్ 1, హెల్త్ 2, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం1, ఉపాధి హామి 3, పౌర సరఫరాలు-2, హౌసింగ్ 1, విద్య 6, బిసి వెల్ఫేర్ 1, మత్స్య శాఖ 1, ఏపిసిపిడిసిఎల్ 1, మైన్స్ అండ్ జియాలజీ 1 ఆర్అండ్ బి 1 అర్జీలు స్వీకరించడం జరిగింది.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్....

## -జగన్ పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం

## -జగన్ పాలనపై తీవ్ర విమర్శలు చేసిన మంత్రి అనగాని





రేపల్లె సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో రాజధాని లేని రాష్ట్రానికి, రాజధాని అమరావతిని మహానగరం నిర్మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని గుర్తు చేశారు. అయితే 2019 లో అధికారంలోకి వచ్చిన సైకో జగన్ అబద్ధాలు, మాయ మాటలతో ప్రజలను నిండా ముంచాడని, రాష్ట్ర అభివృద్ధిని 30 సంవత్సరాల వెనక్కి తీసుకువెళ్లాడని మండిపడ్డారు. పేదలను, నిరుద్యోగులను ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆనాడు పాలన చేశారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితమై వ్యవస్థలను నిర్వీర్యం చేశాడని ఆరోపించారు. రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేసి ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రివర్స్ టెండరింగ్ ల పేరుతో రాష్ట్రాన్ని రివర్స్ లో నడిపాడని విమర్శించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల రైతులను రెడ్ కార్పెట్ పై నిలబడి పలకరించిన ఘనుడు జగన్ అని ఎద్దేవ చేశారు. నేనే అంటే అహంకారమని అందుకు నిదర్శనం జగన్మోహన్ రెడ్డి పాలన అన్నారు. మేము అంటే మమకారమని అందుకు నిదర్శనం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనని కొనియాడారు. రాష్ట్రంలో ఊహించని వరదలతో విజయవాడ కకల వికలమైనప్పుడు బాధితులకు అండగా ఉండి వారికి నేనున్నాననే భరోసా కల్పించి ఆదుకున్నారని తెలిపారు. పది రోజులు పాటు నిర్విరామంగా విజయవాడలో బస చేసి బాధితులకు అండగా నిలబడ్డారని చెప్పారు. వరద బాధితులకు ప్రకటించిన సాయం చరిత్రలో ఇంతవరకు ఎవరు ప్రకటించలేదని గుర్తు చేశారు. పంట నష్టం జరిగిన రైతులు తోపాటు, వరదలకు దెబ్బతిన్న ఇంటి యజమానులకు పెద్ద ఎత్తున సహాయం అందజేశారని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న బైకులు, ఆటోలు కారులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు కూడా పరిహారం అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అభివృద్ధి.. సంక్షేమం... పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే ఆశయంతో పాలన సాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమలు లేకుండా యువతను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సామాజిక భద్రతా పింఛన్లు రూ.100 నుండి రూ.1000 రూపాయలకు రూ.1000 నుంచి రూ.2000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది అన్నారు. 2019లొ అధికారంలో కి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రూ. 2000 నుంచి రూ. 3000 పెంచుతానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి రూ. 250 చొప్పున రూ .2750 వరకు పెంచారన్నారు. అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం రూ 2750 నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రూ 4000 పెంచామని వివరించారు. జగన్మోహన్ రెడ్డి కాలంలో రాష్ట్రంలో చీకటి సామ్రాజ్యం రాజ్యమేలిందన్నారు. శాండ్, వైన్, మైన్ మాఫియాలు చెలరేగాయని అన్నారు. హిందువులకు పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కూడా అవినీతికి పాల్పడి దొంగ పనులు చేశారని మండిపడ్డారు. అన్ని మతాల మనోభావాలను కాపాడాల్సిన జగన్ లడ్డు ప్రసాదం లో అవినీతికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. నోటు మీద గాంధీ బొమ్మ పై ఉన్న ప్రేమ జగన్మోహన్ రెడ్డికి ప్రజలపై లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. రేపల్లె పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్థిరమైన రూపకల్పనతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వ నియంత పాలన రాక్షస పాలన అంతం కోసం రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై విశ్వాసంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని నమ్మకాన్ని, వమ్ము చేయకుండా ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పాలను సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధర్ గూడపాటి శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు సలిగల రాజశేఖర్ బాబు, ఆర్డీవో హేలా షారోన్, ఎమ్మార్వో శ్రీనివాసరావు, కమిషనర్ సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నాయకులు, తాత ఏడుకొండలు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, ధర్మ తేజ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎస్ఈసీ ఇండస్ట్రీస్‌ల మధ్య అవగాహన ఒప్పందం.



పొన్నూరు సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని సోమవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ విద్యాసాగర్ దొంతినేనితో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ విద్యాసాగర్ దొంతినేని మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ విద్యాసాగర్ దొంతినేని, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద యువకునికి ఆసుపత్రి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం....



రామగుండం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మన్నెగూడ మహెూనియా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న పులిజాల శంకర్ కు వైద్య ఖర్చుల కొరకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దేవరకొండ నియోజకవర్గానికి చెందిన నిరుపేద పులిజాల శంకర్ వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదానికి గురై తీవ్ర అనారోగ్యం చెందగా, మెరుగైన వైద్య చికిత్స కోసం రంగారెడ్డి జిల్లా, మన్నెగూడలోని మహెూనియా ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు, ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని నల్గొండ జిల్లా ఎన్సీపీ నాయకులు ఇడెం అరుణ్ కుమార్ తెలుసుకొని ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ చేతుల మీదుగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " పులిజాల శంకర్ ప్రమాదం జరిగి అనారోగ్యం పాలయ్యాడని, వైద్య చికిత్సకు డబ్బులకు ఇబ్బందులు పడుతున్నాడని తెలుసుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, ఎన్సీపీ నాయకులు ఇడెం అరుణ్ కుమార్, చెన్నూరి నాగరాజు, ప్రవీణ్ కుమార్, రవితేజ, అనిల్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు లక్ష రూపాయలు చెక్కు అందజేసిన రామకృష్ణ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం



రేపల్లె సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :ఇటీవల కృష్ణా నదికి భారీగా వరదలు రావడంతో విజయవాడ గుంటూరు జిల్లాలోని లంక గ్రామాలు వరదలకు చిక్కుకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గృహాల్లోని వస్తువులు కూడా పాడైపోయాయి పంట పొలాలు నీట మునిగి మురికి పోయాయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది దీంతో ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయమై రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్, యాజమాన్యం విద్యార్థులు కలసి లక్ష రూపాయల చెక్కును రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అన్న గారి సత్యప్రసాద్ కు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావడం సంతోష్ మన్నారు. బాపట్ల జిల్లా సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్, రేపల్లె ఆర్ డి ఓ హెల షారోన్ గారు మరియు ప్రభుత్వ అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు...

# ఓపిక , సంయమనం పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలి...

## రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్...



రామగుండం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : ఓపిక , సంయమనం పాటిస్తూ రోగులకు వైద్య సేవలు అందించాలని, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి వైద్యులకు సూచించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సొసైటి సభ్యుడైన మేయర్ అనిల్ కుమార్ సోమవారం గోదావరి ఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు అనధికారికంగా విధులకు గైర్హాజరు కావడం , పని వేళల్లో అందుబాటులో ఉండకపోవడం వంటి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. మూడు రోజుల ముందుగా సమాచారం ఇచ్చినప్పటికీ ఎనిమిది విభాగాలకు సంబంధించి కేవలం మూడు విభాగాల అధిపతులు మాత్రమే సమావేశానికి హాజరు కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విభాగాల అధిపతులు గైర్హాజరీ కావడం , కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందించడానికి ఎవరూ ముందుకు రాక పోవడంతో పని భారంతో ఇబ్బంది పడుతున్నామని సహాయక , సహచర ప్రొఫెసర్లు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి రోగులు , వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి మరింత మెరుగైన సేవలందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రామగుండం ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతానని మేయర్ అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ టి పి దయాళ్ సింగ్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు ఎ . అశోక్ , ఆర్ . అరుణ, మరియా శిరోమణి , ఆర్ ఏం ఓ లు రేణుక , చంద్ర శేఖర్ , అశోక్ కుమార్ , అప్పారావు తో పాటు పలువురు సహాయక , సహచర ప్రొఫెసర్లు పాల్గొన్నారు.


# నియోజకవర్గంలో 70కోట్లతో విద్యుత్ పనులు

## రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి రవికుమార్



కనిగిరి సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :కనిగిరి నియోజక వర్గ పరిధిలో 70 కోట్ల రూపాయలతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి రవికుమార్ అన్నారు. సోమవారం ఉదయం కనిగిరి నియోజకవర్గం, కనిగిరి మండలం, చాకిరాల గ్రామ పంచాయతీ అర్బన్ కాలనీ లో 3కోట్లరూపాయలతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి తో కలసి ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, కనిగిరి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రంగం ముఖ్యంగ బోర్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఆర్డిఎస్ స్కీమ్ కింద 70 కోట్ల రూపాయలతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించిన సందర్భంగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కును మంత్రి అందజేశారు. అనంతరం 6 మంది షిఫ్ట్ ఆపరేటర్లకు మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ నియామక పత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫుర్,ఎంపిపి డి.ప్రకాశం,విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ, ఆర్డీఓ జాన్ ఇర్విన్, విద్యుత్ శాఖఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ఆసీలు బహిరంగ వేలం పాట.



పొన్నూరు సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని మున్సిపల్ కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ ఆసీలు బహిరంగ వేలం పాట సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో పట్టణానికి చెందిన దాసరి విజయ్ కుమార్ 6 నెలలకు గాను రూ.250 లక్షలు 18% జీఎస్టీ,6 శాతం స్టాంప్ డ్యూటీ తో చేజిక్కించుకున్నాడు. మున్సిపల్ ఆర్ ఐ వెంకటేశ్వరరావు తో పాటు పాటదారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్వతంత్ర అభ్యర్థి



ఆమదాలవలస సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ ని కలిసి బూర్జ మండలం ఖాఖండ్యామ్ ఇసుక డీసిల్టేషన్ పాయింట్లోని జరుగుతున్న అక్రమ రవాణా పై అలాగే చలానా కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని, అధిక రుసుముపై నదీ గర్భంలో లోడింగ్ పై రాత్రిపూట యదేచ్ఛగా లారీలతో ఇసుకను సేకరించి స్టాక్ పాయింట్ కి తరలించడంపై ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అలాగే అనుమతులకు మించి లారీలకు లోడింగ్ చేయడం వల్ల ఇచ్చిన పర్మిషన్ కంటే ఎక్కువ ఇసుక నది నుంచి తీస్తే నది పరివాహక ప్రాంతాలు ముంపుకు గురయ్యే పరిస్థితి ఉంది కనుక అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపును దర్యాప్తు చేయాల్సిందిగా కోరడం జరిగింది అలాగే ఆమదాలవలస నియోజకవర్గంలో జరుగుతున్న నాగావళి నది పరివాహక ప్రాంత గ్రామాల్లో చీమలవలస, నిమ్మతొర్లు వాడ, పాతూరు, కలివరం, దూసి జరుగుతున్న రాత్రిపూట అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిందిగా కలెక్టర్ కి కోరడం జరిగింది.

## పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



నార్పల సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : మండలం పరిధిలోని గూగూడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం సిడిపిఓ భారతి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం, సమతుల ఆహారం, చిరుధాన్యాల తోనే శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని తెలిపారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భవతులకు సీమంతాలను ఘనంగా నిర్వహించారు. ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు మధుమాలిని, సునాలిని, కోఆర్డినేటర్ లావణ్య, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు ఆదినారాయణమ్మ, పార్వతి, వరలక్ష్మి, హెల్పర్లు చాంద్ బి, అంజనమ్మ, గర్భవతులు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కూటమి లక్ష్యం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలం నాలుగవ రోజు గ్రామ సభ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండలం రాజవరంలో ఏర్పాటు చేసినటువంటి గ్రామసభకు పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు గారికి ఘణస్వాగతం పలుకుతూ ఆహ్వానించిన రాజవరం గ్రామస్థులు... గ్రామ సభను మొదటిగా వందేమాతరం గీతం తో ప్రారంభించారు .గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుండి పలు వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజవరం ప్రాథమిక పాఠశాల హెడమాస్టర్ గారు విద్యార్థులు మరియు తోటి ఉపాధ్యాయుల సహకారంతో 25000 వేల రూపాయలు చెక్కును వరద బాధితులు కోసం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి అందించారు... కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది అన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ మండల అధ్యక్షులు తోట రవి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలి





రేపల్లె సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పెనుమాల సుశీల అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ హాలులో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశం లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో శివ పార్వతి మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు అమలు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు నీటిపారు గల శాఖ వారు రైతులకు సకాలంలో మీరందించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలని తెలియజేశారు. ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు పంచాయతీ అధికారులు గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## బాలలతో వ్యాపార సంస్థల్లో పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు

### అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.శేఖర్



ఏలేశ్వరం, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : తబాలలతో వ్యాపార సంస్థలలో పనికి పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఏలేశ్వరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.శేఖర్ అన్నారు. ఏలేశ్వరం కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో ఉన్న నాలుగు మండలాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యాపార సంస్థకు తప్పనిసరిగా లేబర్ లైసెన్స్ ఉండాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, రోజు వారి కూలీలు, పళ్ళ దుకాణదారులు తమ పేర్లను అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో నమోదు చేయించుకుని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు లబ్ది పొందవచ్చు అని ఆయన అన్నారు. అదేవిధంగా కొత్తగా ప్రారంభిస్తున్న భవన సముదాయాలు నిర్మిస్తున్నట్లుంటే తప్పకుండా ఒక శాతం లేబర్ సెస్ యజమానులు కట్టాలని తెలియజేశారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

### తహశీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ శ్రేణుల ధర్నా

### అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత



చొప్పదండి సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :చొప్పదండి పట్టణంలోని స్థానికంగా అలాగే ఆర్నకొండలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు అప్పగించాలంటూ భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి బిజెపి నాయకులు కార్యకర్తలు చొప్పదండి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి చొప్పదండి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ల పనులు మధ్యలో నిలిపివేసి నాడు తెరాస, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తున్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గత పది నెలలుగా ఏ ఒక్కరోజు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఇంటికి తాగునీరు ఉచిత కరెంటు తారక మంత్రమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులైన డబుల్ బెడ్ రూమ్ లకు మంచినీటి సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇంటింటికి ఉచిత కరెంటు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కనీసం కరెంట్ కనెక్షన్ ఇవ్వడం లేదని 2022 డిసెంబర్లో లబ్ధిదారులకు ఇంటి నంబర్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా ఇండ్లపై నంబర్లు రాయకపోవడంలో మతలబు ఏమిటో వివరించాలని కృష్ణారెడ్డి ప్రశ్నించారు.నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలు అయినా కూడా పది లక్షల రూపాయల వెచ్చించి కరెంటు, నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నాలుగు కోట్లతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారిపోయాయని ఒకవైపు పేద లబ్ధిదారులు పశువుల కొట్టాల్లో పూరి గుడిసెల్లో తాటిపత్రుల కింద వర్షాలకు నానా అగచాట్లు పడుతుంటే కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మేకలు,గొర్రెలు,బర్రెలు నివాసం ఉండడం ఎంతవరకు సమంజసమో కాంగ్రెస్ నాయకులు వివరించాలన్నారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ....నెల రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు ప్రారంభించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే గ్రామ గ్రామాన నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం చొప్పదండి తాసిల్దార్ కు బిజెపి నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు.జిల్లా కార్యదర్శి చెపూరి సత్యనారాయణ, మొగిలి సారయ్య, జక్కుల శంకర్,రాజన్నల రాజు,కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్, గుండేటి శివకృష్ణ, తాడురీ రామకృష్ణ,జిట్ట కుమర్ , గుర్రం సమరసింహారెడ్డి, తాడురి శివకృష్ణ, పెద్ది వీరేశం,అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, పొన్నల అజయ్ , లబ్ధిదారులు లక్ష్మి శారద విజయలక్ష్మి బోయిన శాంత, కదారి కనకమ్మ, మానుపాటి శాంత, మాచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జంకె వెంకటరెడ్డిని పరామర్శించిన దద్దాల



కనిగిరి సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :అనారోగ్య కారణాల వలన హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటి పర్తి చంద్రశేఖర్ లు సోమవారం పరా మర్శించారు. వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. వారు తొందరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థించారు

## సాంఘిక సంక్షేమ శాఖ బాలుర తాత్కాలిక వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :స్థానిక అగ్నిమాపక కేంద్రం ఎదురుగా ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మండల పరిషత్ నిధులు 10 లక్షల వెచ్చించి కోనేటి వీధిలోగల ఎస్ వి ఎస్ అప్పలరాజు ఇంటి ఎదురుగా ఉన్న పాత మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, వంట గది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు స్టోర్ రూం వసతులతో ఏర్పాటుచేసిన వసతి గృహాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులందరికీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సమకూర్చిన ప్లాస్టిక్ చాపలు ఎమ్మెల్యే నెహ్రూ అందించారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, కొత్త కొండబాబు, బచ్చల సుధీర్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనం కూలిపోయే పరిస్థితుల్లో ఉండడంతో మండల పరిషత్ నిధులు 10 లక్షల రూపాయలతో తాత్కాలికంగా వీరికి వసతి కల్పించడం జరుగుతుందని తొందర్లోనే హాస్టల్ నిర్మించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటామని హాస్టల్ విద్యార్థులకు చెప్పగానే ఇన్వెటర్ బాహుకరిస్తున్న కొత్త కొండబాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, వేములకొండ జోగారావు, సత్తి సదాశివరెడ్డి, వై బోగుల కొండబాబు యాదవ్, నాండ్ల చిరంజీవి, సందక శంకర్, నేదురి గణేష్, మూరుకుర్తి రాజు, పెద్దాపురం శ్రీమతి వాణి , వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రభాకర్ మరియు రోజా పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి.



ఏలేశ్వరం, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :గ్రామీణ వైద్యులు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందని కాకినాడ సిటీ హాస్పటల్ గ్యాస్ట్రో వైద్యులు అల్లు రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సాయి శుభ రెసిడెన్సి లో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్యామ కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశానికి రవి కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే మలేరియా డెంగు చికెన్ గునియా టైఫాయిడ్ డఏరియా లాంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ యుగంలో ప్రతి ఒక్కరు గ్యాస్ ట్రబుల్ సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామీణ వైద్యులు గ్యాస్టిక్ పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వివి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో మాత్రమే వైద్యం అందించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రోగులను తరలించాలన్నారు. గ్రామీణ వైద్యుల పేరుకు ముందుగానీ వెనుక గాని ఎటువంటి డిగ్రీలు పెట్టకూడదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పదిలం బెన్నిబాబు, ఎస్ రామ లక్ష్మణరావు, వై యస్ మూర్తి, ఎం ఎల్ ఎం జనార్ధన్, అతికినశెట్టి తమ్మారావు, అప్పారావు, కోన శ్రీను, జె సతీష్, ఎస్ నాగేశ్వరరావు ఉన్నారు.

## జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయిన చిన్నంపేట సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు...



చాట్రాయి, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం లో జరిగినటువంటి ఎస్.జి.ఎఫ్ అండర్ 14 అండర్ 17 ఆటల పోటీలలో చాట్రాయి మండలం చిన్నంపేట సిద్ధార్థ హై స్కూల్ బాలబాలికలు అండర్ 14 ఖో - ఖో, కబాడీ, లలో చీపు కీర్తన. అన్నే దీప్తి.వెదుళ్ల నందిని శ్రీజ.మల్లెల్లి హరిచంద్ర ప్రసాద్. డొంకెన భాను తేజ. కల్లేపల్లి సాత్విక్. అండర్ 17 లలో మల్లెల్లి చైతన్య జ్యోతి. అచ్చన పల్లవి. డొంకెన యశ్వంత్. చింతలపాటి జస్వంత్. మోదుగు మోడీ భువన్ సాయి. బొర్రా కార్తీక్. పలగాని జస్వంత్. కేదాసి వినయ్. అను మా విద్యార్థులు 17 గురు విజయకేతనం ఎగరవేసి జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను సిద్ధార్థ హై స్కూల్ ప్రిన్సిపాల్ అయిన పలగాని శ్రీనివాసరావు, పి.ఈ. టి చిమ్మట రాజబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఆర్థిక కష్టాలు వున్నా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వందరోజుల పాలన

-కృష్ణుని పాలెం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

-జగన్ కాలనీ పట్టాలు మాకొద్దు అంటూ తిరిగి ఎమ్మార్వోకు అందజేసిన మహిళలు



తూర్పుగోదావరి జిల్లా, గోకవరం, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :జగన్ ప్రభుత్వ అసమర్థ పాలనలో ఆర్థిక వ్యవస్థ అధ్వానంగా మార్చిన కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కోరుకొండ డి.ఎస్.పి కడలి వెంకటేశ్వరరావు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. గ్రామంలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు.జగన్ కాలనీ ఇళ్ల పట్టాలు 187 అందించగా 157 మంది నివాసయోగ్యంగా లేని ఇల్ల పట్టాలు మాకొద్దు అంటూ తిరిగి ఎమ్మార్వోకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని తెలిపారు. కృష్ణుని పాలెం గ్రామంలో నిరుపయోగమైన ఇళ్ల స్థలాలు ఇచ్చారని వాటిని ఈ రోజు తిరిగి ఇచ్చేసారని మా ప్రభుత్వం లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి నాలుగు లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ ఇవ్వడంతో పాటు గత టిడిపి గత వైసిపి ప్రభుత్వములోను రావలసిన హౌసింగ్ లోన్ బకాయలును త్వరలోనే అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రభుత్వం ముందుందని చెప్పారు.పెన్షన్ పెంపు వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.అన్నాక్యాంటీన్ ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అయిదు రూపాయలకు అందుతోందని చెప్పారు.ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ పై మొదటి సంతకం చేశామని అది కూటమి ప్రభుత్వం ఘనత అని తెలిపారు. కృష్ణుని పాలెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ సచివాలయ సిబ్బందితో ఒకటో తారీఖున అందించాలని సూపర్ సిక్స్ పథకాలన్నీ సంక్రాంతి లోపులో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ఉప్పలపాడు గ్రామంలో గణపతి హెూమం

### ...ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి హిందువులకు ఎంతో ఇష్టమైన దైవం, హిందువులు శ్రీవారు లడ్డు ప్రసాదంను పవిత్రం గా భావిస్తారు, అలాంటి పవిత్ర లడ్డు ప్రసాదమును గత ప్రభుత్వం కాసులకి కక్కుర్తిపడి లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిని జంతువుల కొవ్వుతో కల్తీ చేసిందన్న విషయం ల్యాబ్స్ ద్వారా బయటికి రావడం జరిగింది. దీనికి ప్రాయశ్చిత్త దీక్ష గా పవన్ కళ్యాణ్ 11 రోజులు దీక్ష చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో గండేపల్లి జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను గణపతి హెూమాలు, లలితా పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ గత జగన్ రెడ్డి ప్రభుత్వం కాసులకు కక్కుర్తి పడి నెయ్యిని కల్తీ చేసి హిందువుల మనోభావాలను ఎంతగానో దెబ్బతీసిందని, వెంటనే ఈ విషయం మీద సిబిఐ ఎంక్వయిరీ వేసి జగన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని లేకపోతే హిందూ సంఘాలతో కలిసి నిరసన దీక్షలు చేస్తామని తెలియజేయడం జరిగింది. అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా దేవాలయాలలో హెూమాలు లలితా పారాయణాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడి బోయిన శ్రీను బ్రదర్స్, అంకం ఓం, సత్తి సోమరాజు, సూరంపాలెం బాలు, మాదారపు వీరబాబు, మొగిలి గంగాధర్, దొడ్డ శ్రీను, కాయల మణికంఠ, రేవూరి శ్రీనివాస్, బచ్చుల రాజు, వీరబాబు, పితాని వీరబాబు తదితరులు పాల్గొన్నారు..

## ఏఐఎఫ్ డివై రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయండి



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :ఈనెల 28 న వరంగల్ లో జరుగుతున్న ఏఐఎఫ్ డివై రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏఐఎఫ్ డి వై గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ డి మధుసూదన్ . స్టాలిన్ నగర్ లో రాష్ట్రస్థాయి సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ.. వరంగల్లో రాష్ట్రస్థాయి సమావేశం దేశంలో రాష్ట్రంలో పాలకవర్గాల అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తు కార్యచరణ రూపొందించడానికి ఈ సమావేశం జరుగుతున్నదని తెలిపారు.సెప్టెంబర్ 28న షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా యువజన ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి సమావేశం ప్రాధాన్యత ఇస్తున్న ఇస్తుందని, ఈ సమావేశానికి రాష్ట్రంలోని అనేక జిల్లాల నుండి యువతీ,యువకులు హాజరవుతున్న సందర్భంగా యువత,ప్రజలు, ప్రజాతంత్ర వాదులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువతుల విభాగం గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కన్వీనర్ ఎం.డి సుల్తానా బేగం, కన్వీనింగ్ కమిటీ సభ్యులు డి కీర్తి, ఇ.దశరత్ నాయక్, డి శ్రీనివాసులు,కె.షరీఫ్, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### -టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో, చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు. అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, నివేసిన స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే నివేశణ స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాజు, చెట్ల శంకర్, రమణ, లావణ్య, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజాఖాన్, లక్కం సురేష్ రమేష్ విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రవీందర్, నీల రాజు, కొమ్ము గణేష్, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద ఐసిడిఎస్ సిడిపిఓ ఎం. పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలు..



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో గ్రామ స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు..దీనిలో భాగంగా జగ్గంపేటలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పారిశుధ్య నిర్మూలన, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం నుంచి జగ్గంపేట నాలుగు కూడలి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ.. ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, ప్లాస్టిక్ వాడకం నిర్మూలన, పౌష్టికి మహోత్సవాలు, బేటి బచావో..బేటి పడావో ,పౌష్టికాహారం కోసం తెలియజేయడం జరిగిందన్నారు.. అదేవిధంగా ప్రతి ఒక్కరు తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని, ప్రకృతిని కాపాడాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జగ్గంపేట తాసిల్దార్ జె.వి.ఆర్ రమేష్, ఎంఈఓ స్వామి, పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.సునీత, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, ఏఎన్ఎం, లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అత్తులూరి నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ప్రముఖ పారిశ్రామికవేత్త అత్తులూరి సాయిబాబా తండ్రి స్వర్గీయ అత్తులూరి నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించారు. అనంతరం వారి కుమారులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, ముండ్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, సియాధుల పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

# జె కొత్తూరులో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల్లో భాగంగా జగ్గంపేట మండలం జి కొత్తూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటడం తో పాటు వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారని ఎక్కడ చెవి, చర్మవ్యాధులు, గుండెకు సంబంధించిన పరీక్షలు నిపుణుల పర్యవేక్షణలో జరుగుతుందని అదేవిధంగా ఈనెల 24, 25, 26 తేదీల్లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో దేశ విదేశాల నుండి క్యాన్సర్స్ స్పెషలిస్టులు వస్తున్నారని కాబట్టి ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నివారించాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ క్యాన్సర్ సంబంధించిన పరీక్షలకు వెళ్లే వారికి ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, చింతల కన్నారావు, కేశిరెడ్డి శ్రీను, బద్ది సురేష్, సైనం శ్రీను, అడపా మైనర్, సర్పంచ్, ఎంపీటీసీ, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ భాగ్యలక్ష్మి,డాక్టర్ మాధురి, డాక్టర్ చిన్న, డాక్టర్ అనుదీప్, డాక్టర్ అరోల్, డాక్టర్ రామ్ కుమార్, ఉపాధి, ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బసంత్ నగర్ జిల్లా పరిషత్ స్కూలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని 1984-1994 10 ఎస్ఎస్సి బ్యాచుల మెగా సమ్మేళనం....



రామగుండం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : బసంత్ నగర్ జిల్లా పరిషత్ స్కూలు 1974 లో ప్రారంభమై 2024 వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని,1984-1994 10 ఎస్ఎస్సి బ్యాచుల మెగా సమ్మేళనం అక్టోబర్ 20న జరగబోతుంది. అందుకు సన్నాహకంగా 10 బ్యాచుల ఆత్మీయ మిత్రులందరికీ కలుసుకోవడం జరిగింది. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని గురువుల అడ్రస్సులు సేకరించి ,వారందరినీ ఆహ్వానించి ఘనంగా సన్మానించుకోవాలని అలాగే కమిటీలను వేసుకోవడమైంది జరిగింది. అల్మిని -2024 కన్వీనర్ గా దేవీ లక్ష్మీ నరసయ్య, కోశాధికారిగా తాటిపాముల రమేష్ , సహా కోశాధికారులుగా ఆర్. శ్రీనివాస్, కెఎఫ్టి శంకర్, ఏ రాజేశం,ఫుడ్ కమిటీ తోడేటి రవికుమార్, ఆడెపు నగేష్, గురువుల ఆహ్వాన కమిటీ. ఎస్ లక్ష్మణ్, కే కనకయ్య, పి తిరుపతి, మానిటరింగ్ కమిటీ కే.శ్యాంసుందర్, కె రాజన్న ఉన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ ఈ సోమవారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ సుంకవిల్లి భాస్కరరావు, వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు టిడిపి యువనేత సుంకపల్లి రమేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుధీర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామని ఈ సోమవారం సుంకవల్లి రమేష్ ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, గండేపల్లి జడ్పిటిసి పరిమి బాబు కొత్త కొండబాబు, జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, పైడిపాల సూరిబాబు, కంటిపూడి రామారావు, కంటిపూడి సత్యనారాయణ, విప్పర్ల సురేష్, సారంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి సముదాయం పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) :జగ్గంపేట మండలం రామవరం ఇందిరా యానాదుల కాలనీలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి సముదాయం శిథిలావస్థలో ఉంది. ఎక్కడికి అక్కడ కిటికీలు ఊడిపోవడం బిల్డింగ్ స్లాబ్ ముక్కలుగా రాలిపోవడం జరుగుతుండడంతో బాలికలందరూ భయాందోళనలతో ఉన్న కారణంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు విషయం తెలియజేయడంతో సోమవారం హాస్టల్ మొత్తం పరిశించారు. అనంతరం ఆయన బాలికలు ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలిస్తున్నామని హాస్టల్ నిర్మించే వరకు వీరిని తాత్కాలికంగా ఏదో ఒకచోట ఎకామిడేషన్ కల్పిస్తామని నూతన హాస్టల్ నిర్మించేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వర రావు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, ఎస్ డబ్ల్యు ఓ వాణి, బాలికల వసతిగృహం వార్డెన్ రోజా, బాలుర వసతి గృహం వార్డెన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# “ఇది మంచి ప్రభుత్వం” పై అవగాహన కార్యక్రమం



నందలూరు,సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కూటమి పాలన 100 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నాగిరెడ్డిపల్లి సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జంబు సూర్యనారాయణ పిలుపుమేరకు నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ, అమరావతి,పోలవరానికి నిధులు,అవ్వాతాతలకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, లక్షలాది మంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని అన్నారు. దీపావళికి మూడు ఉచిత సిలిండర్ల పథకం అమల్లోకి రానుందని చెప్పడంతో మహిళలంతా హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.ప్రతీకారాలు, విధ్వంసాలకు ఒడిగట్టినందువల్లే వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారని పేర్కొన్నారు.బీజేపీ,జనసేనలతో కలిసి కూటమి ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తున్నదని తెలిపారు. అనంతరం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి శివరామరాజు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోతురాజు మస్తానయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్,బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు తాటి సుబ్బరాయుడు, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి, కోడూరు ఆదినారాయణ,జనసేన నాయకులు ఆకుల చలపతి, గురివి గారి వాసు, గోవర్ధన్,మున్వర్,పాండే, ఎస్సీ నాయకులు మోడపోతుల రాము, తెదేపా నాయకులు షేక్ మౌలా,పఠాన్ మెహర్ ఖాన్, తుమ్మది శివ,మట్టి బాబు, తుంటి రమణయ్య, నారపుశెట్టి శివ, నరసింహులు,మండెం నాగరాజు, సిరిసిల్ల నాగేంద్ర, పెంచలయ్య, ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉర్లాకులపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో సోమవారం మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పాలనలో ప్రజలకు చేసిన మంచిని వివరిస్తూ పించన్ 4000కు పెంపు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు,ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు,ఉద్యోగులకు,పెన్షనర్లకు ఒకటో తారీఖు నే జీతాలు చెల్లింపు తదితర అంశాలను తెలియజేస్తూ స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ వారు చేస్తున్న సేవాకార్యక్రమాలు ప్రజలకు వివరించడంతో పాటు వందరోజుల పాలనపై ముద్రించిన కరపత్రాలను అందజేయడం జరిగిందని గణజాల తాతారావు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ,బూత్ ఇన్చార్జి కొచ్చా కాసులమ్మ, కోసూరి మల్లిరెడ్డి,వడుగుల నాగరాజు,కించి వెంకటరెడ్డి,దౌనూరి రమణ,మాజీ సర్పంచ్ కోసూరి గంగ,కోన అప్పలకొండ,కోసూరి మణి,కోసూరి భారతి,సచివాలయం ఉద్యోగి కె సహదేవ్

# మంచి ప్రభుత్వంలో అందరికి మంచే జరుగతుంది

**-సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసి తీరతాం**

**-మిత్రుడు ఉగ్రనరసింహరెడ్డి కనిగిరిని అభివృద్ధిచేసి తీరతాడు**

**-వెలిగండ్లమండలంలో పలుఅభివృద్ధిపనులకు శంకుస్థాపనచేసిన మంత్రి రవికుమార్**

**-ఉగ్ర ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికిన టిడిపి నాయకులు**



కనిగిరిసెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : మంచి ప్రభుత్వంలో అందరికి మంచే జరుగుతుందని కులమతాలకు, రజకియాలకు అందరికి సంక్షేమపథకాలు అమలు చెయ్యడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆయన సోమవారం వెలిగండ్లమండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో కనిగిరి శ్యాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని మంత్రి రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చిన రాష్ట్రం భారతదేశంలో లేదని కాని మన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగిందన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి రైతులను వైసిపి దుర్మార్గ పాలన నుండి విముక్తి కలిగించామని అన్నారు. రాష్ట్రంలో పేదవారి ఆకలి తీర్చేందుకు 175 అన్నా క్యాంటీన్లను ప్రారంభించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అత్యంత బాధాకరమైన బుడమేరు వాగు రావడంతో విజయవాడ అతలాకుతమైందని 75 సంవత్సరాలలో వయసులో కూడా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా రాత్రింబవళ్లు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేశారని ఇటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకటం మన అదృష్టంగా భావించాలని ఆయన తెలిపారు. దీపావళి నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు .సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని అందులో ప్రజలకు ఎటువంటి సందేహం వద్దని తెలియజేశారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కొరకు ఈ ప్రాంతవాసులు 18 లక్షల రూపాయలను సేకరించడం ఎమ్మెల్యే గొప్పతనమని అన్నారు.డోక్రా మహిళలకు గతంలో ఐదు లక్షలు ఇచ్చే వారిని ఇప్పుడు దానిని 10 లక్షలకు పెంచుతున్నట్లు గుర్తు చేశారు.ఈ ప్రాంత ప్రజల జీవిత ఆశయమైన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నా వంతుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎకరాకి కౌలుదారులకి 2,000 ఇచ్చేవారని మంత్రివర్యులు చొరవతో రిలయన్స్ వారి సహకారంతో కౌలుకిచ్చే రైతులను రైతులకి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అందుకు సుముఖంగా ఉన్న భూమి కలిగిన రైతులు ముందుకు వచ్చినట్లయితే రిలయన్స్ వారు ఆ సహకారం అందిస్తారని తెలియజేశారు. ముందుగా నాగిరెడ్డిపల్లిలో ప్రభుత్వ వైద్యశాల కోటి 87 లక్షలతో నిర్మించిన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం వెలిగండ్ల నందు 43 లక్షలతో సచివాలయం, 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం , 65 లక్షలతో ఎస్సీ పాలెం నందు సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అర్జున్ నాయక్, ఆర్డీవో జాన్ ఇర్విన్, తహ సి ల్దార్ సువర్ణ, ఎంపీడీవో రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# పీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వ్యక్తులకు ఎన్నుకోండి.

### గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు.



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : రాష్ట్రంలో షెడ్యూల్ ప్రాంతంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 8 వరకు పీసా గ్రామసభలు జరుగుతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో జరిగే పీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వ్యక్తులను చైర్మన్ గా ఎన్నుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు సోమవారం డిమాండ్ చేశారు,సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 8 మధ్య జరుగుతున్న పీసా గ్రామసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం ఉండకూడదని,ఆ గ్రామం లో ఆదివాసీ లు ఎన్నుకునే స్వేచ్ఛ ఇవ్వాలని,రాజకీయ పార్టీ ల జోక్యం లేకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు, గ్రామ సభ జరుగు గ్రామంలో మూడు వంతుల హాజరు కచ్చితంగా ఉండాలని, మొక్కుబడి గ్రామసభలు నిర్వహించవద్దన్నారు,ఈ గ్రామ సభ యొక్క ప్రాధాన్యత గ్రామంలో వివరించాలని చదువుకున్నటువంటి యువత ఎక్కువ మంది పాల్గొనాలని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు,హక్కులు,జీవోలు, రక్షింపబడాలి అంటే,పీసా గ్రామ సభ తీర్మానం చాలా ముఖ్యమని,పంచాయతీ తీర్మానం కన్నా విలువైనదని పేర్కొన్నారు,పీసా కమిటీ తీర్మానం,ప్రాధాన్యత కలిగిన ఎన్నికలో ఆదివాసులందరూ పాల్గొని రాజకీయాలకతీతంగా హక్కుల కోసంపోరాడే వ్యక్తులను,చట్టాలపై అవగాహన అన్న వ్యక్తులను అధ్యక్ష,కార్యదర్శులు, ఉ పాధ్యక్షులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు,లేకుంటే గిరిజనులకు,ఏజెన్సీ ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్ళి కానుక..

### 20 వేల రూపాయలు అందజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్......



కాకినాడ జిల్లా, కిర్లంపూడి,సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : కిర్లంపూడి మండలం వీరవరం గ్రామానికీ చెందిన కాకర మణిబాబు, మాణిక్యం దంపతుల కుమార్తె స్నేహ వివాహం సోమవారం వీరవరం గ్రామంలో జరగడంతో కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వధువు తల్లిదండ్రులకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పేదింటి వధువు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, దీనికోసం వారం రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, తోట గాంధీ, మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటి బాబు, గొల్లపల్లి సూరిబాబు, కంచుమర్తి రాఘవ , సర్పంచ్ వీరం రెడ్డి కాశీబాబు , పాఠంశెట్టి రవి, కుంచే తాతాజీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి లో మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం.



వేటపాలెం సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వేటపాలెం మండల స్థాయి అండర్ -14, అండర్ - 17 బాల, బాలికలకు అథ్లెటిక్స్ షటిల్ బ్యాడ్మింటన్, చెస్,యోగ క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్. ఎమ్. సి. ఛైర్మన్ చెరుకూరి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎమ్. శేఖరరావు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే స్కూల్ గేమ్స్ పునాది అని, అంతే కాకుండా క్రీడలు పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పతాయని అన్నారు. ఆటలలో గెలవడం కంటే పోరాడటం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం పెంచుకోవడంతో పాటుఓర్పు, సమయస్ఫూర్తి అత్యవసరం. ఈ కార్యక్రమంలో ఇంకా చీరాల అసెంబ్లీ నియోజకవర్గ క్రీడల సమన్వయ కర్త ఎమ్. సీతాదేవి, మండల క్రీడా సమన్వయ కర్త కర్ల నాగేశ్వర రావు , స్టాఫ్ సెక్రటరీ బుద్ది మోహనరావు వేటపాలెం మండలం లోని ప్రభుత్వ, ప్రయివేట్ స్కూల్స్ కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివకేశవ ఆలయానికి 50 వేల విరాళం



చొప్పదండి,సెప్టెంబర్ 23 (జనం రిపోర్టర్) : చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయానికి స్థానికులు గుర్రం లక్ష్మి-కొమురెల్లారెడ్డి, కుమారుడు మధు రెడ్డి లు 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పూజారులు జనగామ సత్తయ్య, సింహాచలం మురళి, కపిల మల్లికార్జున్, వివేకానంద క్లబ్ సభ్యులు దండే శ్రీను, మంచాల మోహన్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

